# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 279 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 18 జనవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




## విద్యకే తొలి ప్రాధాన్యం

**పేదలకు పంచేందుకు**

**ప్రభుత్వం వద్ద భూమి లేదు : సీఎం రేవంత్ రెడ్డి**

**జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు**

**చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ**

**తాను విద్యా సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడి**

జడ్చర్ల, జనవరి 17 (ప్రభాత ఉదయం)

బూర్గుల రామకృష్ణారావు తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా బిడ్డకు సీఎం పదవి దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో రేవంత్ రెడ్డి పర్యటించారు. జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సీఎం, మహబూబ్‌నగర్

..మిగతా 2లో

## మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

**మహిళలకు 50 శాతం**

**ఖరారైన కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు**

**జీహెచ్ఎంసీ కార్పొరేషన్ రిజర్వేషన్ జనరల్ మహిళకు కేటాయింపు**

**కార్పొరేషన్లలో రిజర్వేషన్లు ఒకటి ఎస్సీ, ఒకటి ఎస్టీ, 3 బీసీలు**

**121 మున్సిపాలిటీల్లో 5 ఎస్టీ, 17 ఎస్సీ, 38 బీసీలు**




హైదరాబాద్, జనవరి 17 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మున్సిపల్ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లను ప్రభుత్వం శనివారం(జనవరి 17వ తేదీ) ఖరారు చేసింది. ఎస్టీలకు 5, ఎస్సీలకు 17, బీసీలకు 38, జనరల్ కేటగిరికి 61 స్థానాలు కేటాయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

ఎస్టీ కేటగిరీ
1. కొల్లూరు: ఎస్టీ (జనరల్)
2. భూత్పూర్: ఎస్టీ (జనరల్)
3. మహబూబాబాద్: ఎస్టీ (జనరల్)
4. కేశసముద్రం: ఎస్టీ (మహిళ)
5. ఎల్లంపేట్ : ఎస్టీ (మహిళ)

ఎస్సీ కేటగిరీ
1. స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీ (జనరల్)
2. చొప్పదండి: ఎస్సీ (మహిళ)
3. జమ్మికుంట: ఎస్సీ (జనరల్)
4. హుజురాబాద్: ఎస్సీ (మహిళ)
5. ఎదులాపురం: ఎస్సీ (మహిళ)
6. డోర్నకల్: ఎస్సీ (జనరల్)
7. లక్సింపేట్: ఎస్సీ (జనరల్)
8. మూడుచింతలపల్లి: ఎస్సీ (జనరల్)
9. నందికొండ: ఎస్సీ (జనరల్)
10. మొయినాబాద్: ఎస్సీ (జనరల్)
11. గడ్డపోతారం: ఎస్సీ (మహిళ)
12. కోహిర్: ఎస్సీ (జనరల్)
13. ఇంద్రేశం: ఎస్సీ (మహిళ)
14. చేర్యాల: ఎస్సీ (మహిళ)
15. హుస్నాబాద్: ఎస్సీ (జనరల్)
16. వికారాబాద్: ఎస్సీ (మహిళ)
17. మోత్కూరు: ఎస్సీ (మహిళ)

బీసీ కేటగిరి
1. ఇల్లెందు: బీసీ (మహిళ)
2. జగిత్యాల: బీసీ (మహిళ)
3. జనగాం: బీసీ (జనరల్)
4. భూపాలపల్లి: బీసీ (జనరల్)
5. లీజ: బీసీ (జనరల్)

..మిగతా 2లో

## దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు



**ప్రారంభించిన ప్రధాని మోదీ**

**హౌడా-గువాహటి స్లీపర్ రైలుకు పచ్చజెండా**

న్యూఢిల్లీ, జనవరి 17 (ప్రభాత ఉదయం)

దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. పశ్చిమ బంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన ప్రధాని హావ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తిరిగే వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించారు. గువాహటి నుంచి హావ్‌డాకు తిరిగివచ్చే స్లీపర్ రైలుకు ఆయన వర్చువల్‌గా పచ్చజెండా ఊపారు. అంతకుముందు మోదీ రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను పరిశీలించారు. అందులో ప్రయాణిస్తున్న విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. కాగా, ఈ రైలు

..మిగతా 2లో




## జెఇఇ పరీక్షల అడ్మిట్ కార్డుల విడుదల


న్యూఢిల్లీ, జనవరి 17 (ప్రభాత ఉదయం)

జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. జనవరి 21, 22, 23, 24 తేదీల్లో జరగనున్న పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డుల్ని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్-1 పరీక్ష, 29న పేపర్ -2 పరీక్ష జరగనున్నాయి. ప్రస్తుతానికి తొలి నాలుగు రోజుల అడ్మిట్ కార్డులను విడుదల చేయగా.. 28, 29 తేదీల్లో జరిగే పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను తర్వాత విడుదల చేయనున్నారు. మొత్తం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. తొలి షిఫ్టు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; రెండో షిఫ్టు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు.

## బంగ్లాలో మరో హిందూ యువకుడి దారుణ హత్య

న్యూఢిల్లీ, జనవరి 17 (ప్రభాత ఉదయం)

బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హాషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హాషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హాషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో నేడు సిఎం పర్యటన

**సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్**

**జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం**

**అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి**

హైదరాబాద్, జనవరి 17 (ప్రభాత ఉదయం)

ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ

..మిగతా 2లో



## ఆకర్షణీయ ప్రకటనలతో మోసాలు

**అలాంటి వారిని బొక్కలో తోస్తాం**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే**

**నగరపోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక**

హైదరాబాద్, జనవరి 17 (ప్రభాత ఉదయం)

సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల



# మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

మొదటి పేజీ తరువాయి...

6. వడ్డేపల్లి: బీసీ(జనరల్)
7. అలంపూర్: బీసీ (జనరల్)
8. బిచ్కుంద: బీసీ (జనరల్)
9. కామారెడ్డి: బీసీ (మహిళ)
10. బాన్సువాడ: బీసీ (మహిళ)
11. ఆసిఫాబాద్: బీసీ(జనరల్)
12. కాగజ్‌నగర్: బీసీ (మహిళ)
13. దేవరకద్ర: బీసీ (మహిళ)
14. చెన్నూరు: బీసీ (మహిళ)
15. మెదక్: బీసీ (మహిళ)
16. ములుగు: బీసీ (మహిళ)
17: కొల్లాపూర్: బీసీ (మహిళ)
18. అచ్చంపేట: బీసీ (మహిళ)
19. నాగర్‌కర్నూల్: బీసీ (జనరల్)
20. దేవరకొండ: బీసీ (మహిళ)
21. మద్దూరు: బీసీ (జనరల్)
22. పెద్దపల్లి : బీసీ (జనరల్)
23. మంథని: బీసీ (జనరల్)
24. వేములవాడ: బీసీ (జనరల్)
25. షాద్‌నగర్: బీసీ (జనరల్)
26. జిన్నారం: బీసీ (జనరల్)
27. జహీరాబాద్: బీసీ (జనరల్)
28. గుమ్మడిదల: బీసీ (జనరల్)
29. సిద్దిపేట: బీసీ (జనరల్)
30. గజ్వేల్: బీసీ (మహిళ)
31. దుబ్బాక: బీసీ (మహిళ)
32. హుజూర్‌నగర్: బీసీ (జనరల్)
33. తాండూరు: బీసీ (జనరల్)
34. పరిగి: బీసీ (మహిళ)
35. కొత్తకోట: బీసీ (మహిళ)
36. ఆత్మకూరు: బీసీ (మహిళ)
37. నర్సంపేట: బీసీ (మహిళ)
38. ఆలేరు: బీసీ (మహిళ)

అన్‌రిజర్వుడ్

1. ఆదిలాబాద్: మహిళ (జనరల్)
2. అశ్వారావుపేట: మహిళ (జనరల్)
3. పర్కాల్: అన్‌రిజర్వుడ్
4. కోరుట్ల: మహిళ (జనరల్)
5. రాయికల్: అన్‌రిజర్వుడ్
6. మెట్‌పల్లి: అన్‌రిజర్వుడ్
7. ధర్మపురి: మహిళ (జనరల్)
8. గద్వాల: మహిళ (జనరల్)
9. ఎల్లారెడ్డి: అన్‌రిజర్వుడ్
10. సత్తుపల్లి: మహిళ (జనరల్)
11. వైరా: మహిళ (జనరల్)
12. మధిర: మహిళ (జనరల్)
13. జడ్చర్ల: అన్‌రిజర్వుడ్
14. తొర్రూర్: అన్‌రిజర్వుడ్
15. మరిపెడ: మహిళ (జనరల్)
16. ఖ్యాతన్‌పల్లి: మహిళ (జనరల్)
17. బెల్లంపల్లి: మహిళ (జనరల్)
18. రామాయంపేట: మహిళ (జనరల్)
19. నర్సాపూర్: మహిళ (జనరల్)
20. తుప్రాన్: మహిళ (జనరల్)
21. అలియాబాద్: మహిళ (జనరల్)
22. కల్వకుర్తి: మహిళ (జనరల్)
23. చందూరు: అన్‌రిజర్వుడ్
24. నకిరేకల్: అన్‌రిజర్వుడ్
25. హాలియా: అన్‌రిజర్వుడ్
26. మిర్యాలగూడ: మహిళ (జనరల్)
27. చిట్యాల: మహిళ (జనరల్)
28. నారాయణపేట: మహిళ (జనరల్)
29. కోస్గి: అన్‌రిజర్వుడ్
30. మక్తల్: అన్‌రిజర్వుడ్
31. ఖానాపూర్: అన్‌రిజర్వుడ్
32. భైంసా: అన్‌రిజర్వుడ్
33. నిర్మల్: మహిళ (జనరల్)
34. భీంగల్: మహిళ (జనరల్)
35. ఆర్మూర్: మహిళ (జనరల్)
36. బోధన్: అన్‌రిజర్వుడ్
37. సుల్తానాబాద్: అన్‌రిజర్వుడ్
38. సిరిసిల్ల: మహిళ (జనరల్)
39. శంకరపల్లి: అన్‌రిజర్వుడ్
40. చేవెళ్ల: అన్‌రిజర్వుడ్
41. ఇబ్రహీంపట్నం: అన్‌రిజర్వుడ్
42: ఆమన్‌గల్: అన్‌రిజర్వుడ్
43. కొత్తూర్: అన్‌రిజర్వుడ్
44. సదాశివపేట: మహిళ (జనరల్)
45. నారాయణఖేడ్: అన్‌రిజర్వుడ్
46. ఆందోల్–జోగిపేట: అన్‌రిజర్వుడ్
47. సంగారెడ్డి: మహిళ (జనరల్)
48. ఇస్నాపూర్: మహిళ (జనరల్)
49. సూర్యాపేట: అన్‌రిజర్వుడ్
50. తిరుమలగిరి: అన్‌రిజర్వుడ్
51. కోదాడ: మహిళ (జనరల్)
52. నేరేడుచర్ల: అన్‌రిజర్వుడ్
53. కొడంగల్: అన్‌రిజర్వుడ్
54. వనపర్తి: మహిళ (జనరల్)
55. అమరచింత: అన్‌రిజర్వుడ్
56. పెబ్బేరు: అన్‌రిజర్వుడ్
57. వర్ధన్నపేట: అన్‌రిజర్వుడ్
58. పోచంపల్లి: అన్‌రిజర్వుడ్
59. యాదగిరిగుట్ట: మహిళ (జనరల్)
60. భువనగిరి: మహిళ (జనరల్)
61: చౌటుప్పల్: మహిళ (జనరల్)

## ఆకర్షణీయ ప్రకటనలతో మోసాలు

మొదటి పేజీ తరువాయి...

సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎ÷–లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.



## దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు

మొదటి పేజీ తరువాయి...

హావ్‌డా– గువాహటి మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. పూర్తిస్థాయి ఏసీ బోగీలు కలిగిన వందే భారత్ స్లీపర్ రైలు విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగిస్తుందని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సుదూర ప్రయాణాలను వేగంగా, సురక్షితంగా, మరింత సౌకర్యవంతంగా చేయడానికి వందే భారత్ స్లీపర్ రైలు అనువైనదని ్రామీ పేర్కొంది. ఈ రైలు హౌడా– గువాహటి మధ్య ప్రయాణ సమయాన్ని రెండున్నర గంటలు తగ్గిస్తుందని తెలిపింది. దీని వల్ల ఆధ్యాత్మిక యాత్రలకు, పర్యాటకానికి మంచి ఊతం లభిస్తుందని వివరించింది. ఈ స్లీపర్ రైలు గరిష్ఠంగా గంటకు 180 కి.మీ. వేగాన్ని చేరుకుంది. రీసెంట్‌గా రైల్వే భద్రత కమిషనర్ సమక్షంలో రాజస్థాన్‌లోని కోటా నుంచి మధ్యప్రదేశ్‌లోని నాగ్దా మధ్య స్పీడ్ టెస్టింగ్ చేశారు. ఈ టెస్టింగ్ లో వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. వేగాన్ని సాధించింది. ఈ సమయంలో గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా పెట్టి రైలులో ఉంచినా, గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు ఒక్క చుక్క నీరు బయటకు చిలకలేదు. దీనికి సంబంధించిన వీడియోను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.సుదూర ప్రయాణాల కోసం ఈ స్లీపర్ రైలును ప్రత్యేకంగా రూపొందించారు. ఇందులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయిఅందులో పదకొండు ఏసీ 3– టైర్, నాలుగు ఏసీ 2–టైర్, ఒక ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. మొత్తం 823 మంది ప్రయాణించవచ్చు. అప్పర్ బెర్త్‌కు ఈజీగా ఎక్కేందుకు ఎర్గోనామిక్ లాడర్ ఉంటుందిప్రయాణికులకు భద్రతతోపాటు అనేక సౌకర్యవంతమైన సదుపాయాలను అందించేలా రూపొందించారు. రీజనరేటివ్ బ్రేకింగ్ వ్యవస్థ ఇందులో ఉంది. అంటే బ్రేక్ వేసినప్పుడు ఉష్ణంగా మారే గతిశక్తిని మళ్లీ విద్యుత్‌శక్తిగా మార్చుతారుకుషన్ బెర్తులు, ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, బయో– వాక్యూమ్ టాయిలెట్లు, అధునాతన సస్పెన్షన్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. విమానాల్లో మాదిరిగా ఆధునిక బయో–వాక్యూమ్ టాయిలెట్లతో పాటు ఫస్ట్ క్లాస్‌లో హాట్ వాటర్ షవర్ కూడా ఉంటుందిప్రతీ బోగీలో సీసీటీవీలు, కవచ్ భద్రతా వ్యవస్థ సదుపాయాలతో రూపొందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులు లోకోపైలట్‌తో మాట్లాడే పరికరాలు ఉన్నాయి. అగ్ని ప్రమాదాన్ని గుర్తించి ఆటోమేటిక్‌గా దాన్ని నివారించడం ఈ రైలులో మరో ప్రత్యేకతదివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్లు, బేబీ కేర్ యూనిట్ ఉంటాయి. రాత్రి వేళ లో–ఇంటెన్సిటీ నైట్ లైటింగ్ ఫీచర్‌తో పాటు సెన్సార్ ఆధారిత లైటింగ్ వ్యవస్థ దీని ప్రత్యేకతడిజిటల్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లేలు, ఆడియో అనౌన్స్‌మెంట్లు, మాడ్యులర్ ప్యాంట్రీలు వందేభారత్ స్లీపర్ రైళ్ల సొంతం. ఇందులో మినిమమ్ ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు

## ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో నేడు సిఎం పర్యటన

మొదటి పేజీ తరువాయి...

మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# జనవరి 28 నుండి 31 వరకు మేడారం జాతర

### కాకతీయ రాజుతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు

### నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం

ములుగు, జనవరి 17 (ప్రభాత ఉదయం)

రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది.

# విద్యకే తొలి ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి...



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మంత్రి దామోదర రాజనరసింహ, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు.

ప్రభుత్వం వద్ద భూమి లేదు : తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ రెడ్డి దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులే ఇప్పటికీ మనకు జీవనాధారమని తెలిపారు. తాను కూడా సాగునీటి ప్రాజెక్టులు, విద్యా సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, పీవీ నరసింహారావు ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను పేదలకు పంచిందని పేర్కొన్నారు. ఇప్పుడు పేదలకు భూమి పంచేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదన్న రేవంత్ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదని స్పష్టం చేశారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన వారికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం చేస్తోందని గుర్తు చేశారు.

ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది : మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ ఉందన్న సీఎం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లి తట్ట పని, మట్టి పని చేసిన వాళ్లు పాలమూరు బిడ్డలని తెలిపారు. దేశంలో అత్యంత వెనకబడిన మండలం జిల్లాలోని గట్టు మండలమని, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

కేసీఆర్ పదేళ్ల పాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా సాధించలేదని ఆరోపించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారని అన్నారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఉద్దండాపూర్ జలాశయం భూనిర్వాసితులకు నిధులు చెల్లించలేదని, సంగంబండ వద్ద బండ పగలగొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

ఎవరూ శత్రువులు లేరు : ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తెచ్చేందుకే ప్రధాని మోదీని కలుస్తున్నానన్న రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని, తర్వాత ప్రజల కోసం కలిసి పని చేస్తామని వెల్లడించారు. తనకు ఎవరూ శత్రువులు లేరని, రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లోనే ఓడించానని, ఎన్నికల తర్వాత తనకు ఎవరి మీద కోపం లేదని, శత్రుత్వం లేదని, పేదరికం, నిరక్ష్యరాస్యత మాత్రమే మనకు శత్రువులుగా భావిస్తామని తెలిపారు.

మూడేళ్లకే కూలింది : గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన చివరి జీవో నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకమని, నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని అన్నారు. గతంలో పాలమూరు జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదని, మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలెవరినీ తన ఫామ్‌హౌస్‌లోకి రానీయలేదని విమర్శించారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత తనదని, పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు.

మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈసారి ప్రజలు తరిమికొడతారని, పదేళ్లలో రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారని అది మూడేళ్లకే కూలిందని విమర్శించారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇవాళ 3.50 కోట్ల మంది పేదలకు రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామని, మహిళలకు పంపిణీ చేసిన బతుకమ్మ చీరల్లో కూడా కమీషన్లు తిన్నారని తెలిపారు. సూరత్ నుంచి కిలోల చొప్పున చవక చీరలు తెచ్చి నేత చీరలు అని మోసం చేశారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని, అద్దె బస్సులకు యజమానులుగా చేశామని అన్నారు. మహిళలు పెట్రోల్ బంకులు పెట్టుకుంటే భూమి కూడా ఇస్తున్నామని వివరించారు.

"ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తెచ్చేందుకే ప్రధాని మోదీని కలుస్తున్నా. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తాం. తర్వాత ప్రజల కోసం కలిసి పనిచేస్తాం. నాకు ఎవరూ శత్రువులు లేరు. రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లోనే ఓడించాను. ఎన్నికల తర్వాత నాకు ఎవరి మీద కోపం లేదు, శత్రుత్వం లేదు. పేదరికం, నిరక్ష్యరాస్యత మాత్రమే మనకు శత్రువులుగా భావిస్తా."– రేవంత్ రెడ్డి, సీఎం

# నింగిలో విహారం..ఉప్పొంగె నగరం





రాజేంద్రనగర్,జనవరి17(ప్రభాత ఉదయం)

సంక్రాంతి సందర్భంగా 'సెలబ్రేట్ దిస్కై' పేరుతో పర్యాటకశాఖ ఏర్పాటు చేసిన హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ వేదికగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ వేడుకలను ప్రారంభించారు.పరేడ్ మైదానంలో సాయంత్రం మరిన్ని బెలూన్స్ విహరించాయి.





రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజరు బి కృష్ణా రెడ్డి కి వినతి పత్రం అందచేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలి

బుద్వేల్, జనవరి 17 (ప్రభాత ఉదయం) ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన అన్ని సదుపాయాలను వెంటనే ఇవ్వాలని కోరుతు శనివారం విశ్రాంత ఉద్యోగులు రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిపో మేనేజరు బి క్రిష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఏపి రెడ్డి, వేముల వెంకటేశ్, జీఎన్ రెడ్డి, ఎంవీ రెడ్డి, కేపి కుమార్, అశోక్ రెడ్డిలు మాట్లాడుతూ, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన 2017 పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే హయ్యర్ ఫెన్షన్ ను ఇచ్చి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన 2021 పీఆర్సీ తో పాటు అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 21న ఆర్టీసీ బస్ భవన్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులందరు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## నేడు పాత కర్నూల్ రోడ్డులో నిరసన

బుద్వేల్, జనవరి 17 (ప్రభాత ఉదయం)



రాజేంద్రనగర్ ప్రాంతాలను హైదరాబాద్ లో కలుపవద్దని ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాత కర్నూల్ రోడ్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆ పార్టీ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ఓ ప్రకటన లో తెలిపారు. నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరవుతారన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న రాజేంద్రనగర్ డీసీపీ, ఏసీపీ పరిధులను హైదరాబాద్ లో కలిపారన్నారు. అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పొరేషన్ లో కలప కుండ సైబరాబాద్ కార్పొరేషన్ లో కలపాలన్నారు. అందుకే నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## ఉద్యాన వర్శిటీ విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్ అడ్డుకోవడం సరికాదు

### పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు నాగులపల్లి సంగారెడ్డి

బుద్వేల్, జనవరి 17 (ప్రభాత ఉదయం)



శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాలకోసం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ ను అడ్డుకోవాలనే ఆలోచన తో కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అందులో వాస్తవం లేదని వర్శిటీ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు నాగులపల్లి సంగారెడ్డి అన్నారు. ఉద్యాన వర్శిటీ లో ఎనిమిది సం వత్సరాలుగా ఎలాంటి నియామక నోటిఫికేషన్ లేకపోవడంతో చదువు పూర్తయి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అనేక మంది విద్యార్థులు ఆశతో నోటిపికేషన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఉద్యాన వర్శిటీ లో కొందరు పీహెచ్ఎ ఫైనల్ ఇయర్ లో ఉన్న వాళ్లు కావాలని అసత్య ఆరోపణలు చేస్తు తమ చదువు పూర్తయ్యాక నోటిపికేషన్లు ఇవ్వాలనే దురుద్దేశ్యం కలిగి ఉన్నారన్నారు. అది మంచి పద్ధతి కాదన్నారు. విశ్వవిద్యాలయంలో సరైన అధ్యాపకులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎనిమిది సంవత్సరాలకు ముందు నుంచి ఉద్యాన డిగ్రీలు పూర్తి చేసిన వారి పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. అనవసర ఆరోపణలు చేస్తు ఉద్యాన విశ్వవిద్యాలయ ప్రతిష్టను దెబ్బతీయవద్దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన విద్యను, తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేయడానికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇప్పించిందని గుర్తు చేశారు. మునుపెన్నడు చేయలేని విదంగా ఉద్యాన వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి ప్రభుత్వం తో మాట్లాడి 79 అసిస్టెంట్ ప్రొఫెసర్, 17 ప్రొఫెసర్, 44 అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం అనుమతి తీసుకుని నోటిఫికేషన్ ను విడుదల చేశారని, ఇది శుభ పరిణామం అన్నారు.



నిరసనలు తెలుపడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ రాజేంద్రనగర్ పోలీసులకు వినతి పత్రం అందచేస్తున్న అఖిల పక్ష పార్టీల నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, పోరెడ్డి ధర్మారెడ్డి, చెట్టిగారి నరేందర్, జె రుద్ర కుమార్ తదితరులు

## 300 డివిజన్లతో ఒకే కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తే సరే...

### లేదంటే రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను నూతనంగా ఏర్పాటు చేసే సైబరాబాద్ కమిషనరేట్ లో ఉంచాలి : అఖిల పక్ష పార్టీల నాయకులు

బుద్వేల్, జనవరి 17 (ప్రభాత ఉదయం)

300 డివిజన్లతో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని, ఒక వేళ మూడు కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలనుకుంటే రాజేంద్రనగర్, అతా 4 పూర్ సర్కిళ్లను సైబరాబాద్ లో కలుపాలని బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్లతో పాటు రాజేంద్రనగర్ ఏసీపీ, డీసీపీ లను కూడా సైబరాబాద్ కమిషనరేట్ లోనే ఉంచాలని కోరారు. శనివారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల కు చెందిన అఖిల పక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశ నిర్ణయాలను మీడియా కు తెలియజేశారు. గ్రేటర్ లో డివిజన్ల విభజన అస్తవ్యస్థంగా చేపట్టారన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో గతంలో ఉన్న ఐదు డివిజన్లతో పాటు నూతనంగా ఏర్పాటైన రెండు డివిజన్లను కూడా రాజేంద్రనగర్ సర్కిల్ లోనే కలిపి ఉంటే బాగుం డేదన్నారు. అలా కాకుండ రాజేంద్రనగర్ సర్కిల్ లో కిస్మత్ పూర్, బండ్లగూడ, హైదర్శా కోట్ డివిజన్లను కలిపి, అత్తాపూర్ సర్కిల్ లో అత్తాపూర్, హైదర్ గూడ కాటేదాన్, మైలార్దేవుపల్లి, శాస్త్రీపురం, సులేమాన్ నగర్ డివిజన్లను కలిపారని, ఇది ఎంత వరకు సమంజసమో అధికారులకు, ప్రజా ప్రతినిధులకే తెలియాలన్నారు. ఇప్పటికైన అధికారులు ఆలోచించి ఏ ప్రాంతాలను ఆ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సర్కిళ్లలో కలిపితే పాలన పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. పోలీస్ స్టేషన్లను కూడా గతంలో ఉన్నట్లు సైబరాబాద్ కమిషనరేట్ లోనే ఉంచాలన్నారు. ఇదే విషయమై సోమ, మంగళవారాలలో శాంతియుత వాతవరణంలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు సంబందించి అనుమతి ఇవ్వాలని కోరుతు రాజేంద్రనగర్ పోలీసులకు వినతి పత్రం అం దజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జై రుద్రకుమార్, వివిధ పార్టీల నాయకులు జె ఆనంద్ గౌడ్, సి.చిన్న, ఆదిత్య, రియాజ్, ఖాజ, రమేశ్, నర్సింహ్మా, విశాల్, సంతోష్, అఖిలేశ్ తదితరులు పాల్గొన్నారు.




అఖిల పక్ష పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న బీ ఆర్ ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి



## రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం):

జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియని శనివారం పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు.జిల్లా లోని జనగాం మున్సిపాలిటీ లోని 30 వార్డు లు, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని 18 వార్డు ల రిజర్వేషన్ ఖరారు లో భాగం గా.మున్సిపాలిటీ లకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సి, ఎస్టీ లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్బంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేసారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మన విశ్వం అక్షర పాఠశాల విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం)




గద్వాల జిల్లా కేంద్రంలోని విశ్వం అక్షర విద్యార్థులు 42 మంది అబ్దుల్ కలాం సైన్స్ ఒలంపియాడ్ కు ఎంపికయ్యారు.నవంబర్ నెలలో నిర్వహించిన అబ్దుల్ కలాం సైన్స్ ఒలంపియాడులో విశ్వం అక్షర విద్యార్థులు 42 మంది రాష్ట్రస్థాయి కి ఎంపిక అవగా వారిలో 14 మంది గోల్డ్ మెడలు,11 మంది సిల్వర్ మెడలు సాధించి విజయ దుందుభిమోగించారు.ఇంతటి అద్భుత ఫలితాలు కనబరచిన విద్యార్థులను మన పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ , డైరెక్టర్ పత్తి హరిత , ప్రిన్సిపాల్ రత్నం , ఉపాధ్యాయులు అభినందించారు

# ఈ నెల 28 నుంచి యువతకు, విద్యార్థులకు సీఎం కప్ క్రీడా పోటీలు

### ఆసక్తి గల యువత, విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

బుద్వేల్, జనవరి 17 (ప్రభాత ఉదయం)

ఈ నెల 28 నుంచి వివిధ దశలలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొనాలనుకునే రాజేంద్రనగర్ మండల పరిధిలో నివాసం ఉండే యువ క్రీడా కారులు, విద్యార్థులు య్స్త్ర ఎఎ ఎబజూ అనె వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని రాజేంద్రనగర్ మండల తహాసీల్దార్ బి రాములు, ఎంఈఓ శంకర్ రాథోడ్, సీఎం కప్ రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జి గాంగ్య నాయక్ లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీల టార్చ్ ర్యాలీని శనివారం శివరాం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి రాములు, శంకర్ రాథోడ్, గాంగ్య నాయక్ లు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను అన్ని మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగం గా ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 12 వరకు నియోజకవర్గం స్థాయిలో, ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు జిల్లా స్థాయిలో విద్యార్థులకు సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలలో పాల్గొనాలనుకునే వారు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోని వారు జోనల్, జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొనడానికి అర్హులు కాదన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఉత్తేజం వస్తుందన్నారు. జాతీయ స్థాయి సర్టిపికేట్ పొందిన యువకులకు,




విద్యార్థులకు ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. యువతీ యువకులు, విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళలలో ప్రాక్టీసు చేసుకోవాలన్నారు. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు భూక్య శ్రీను నాయక్, సీఎం కప్ రాజేంద్రనగర్ జోనల్ ఇంచార్జి గాంగ్య నాయక్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 294 పిల్లర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ పోటీలు అండర్ -14, అండర్ - 18, 18 సంవత్సరాల పైబడిన వారికి ఉంటాయన్నారు.




సీఎం కప్ టార్చ్ ర్యాలీ లో పాల్గొన్న తహసీల్దార్ బి రాములు, ఇతర అధికారులు

కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగ తదితర క్రీడలలో సెలక్షన్స్ ఉంటాయన్నారు. ర్యాలీలో శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి , ఎం ప్రభాకర్ రెడ్డి, టీచర్స్ యూనియన్ నాయకులు సుదర్శన్, వెంకటయ్య, యాదగిరి, జనార్దన్ చారి, పీడీ జ్యోతి, ఉపాధ్యాయులు సరళమ్మ, నరసింహ చారి, సుధాకర్, యాదయ్య లు పాల్గొన్నారు.

# పశు సంపద కాపాడుకోవడం సమాజ బాధ్యత

## మండల పశువైద్య అధికారి డాక్టర్ శిల్ప

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం):**

పశు సంపద కాపాడుకోవడం సమాజ బాధ్యత అని దేవరుప్పుల మండల పశువైద్య అధికారి డాక్టర్ శిల్ప అన్నారు.దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామంలో జిల్లా పశు గ్రామీణ సంస్థ వరంగల్, పశువార్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బస్వ ఏలేంద్ర వెంకన్న గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరమునకు రైతులు పశువులను తీసుకురాగా వాటికి డాక్టర్ శిల్ప పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ పాడి పశువులు. పాడి రైతుల పశువులకు రైతుల విధిగా మిక్చర్ , కాల్షియం తో పాటు పచ్చగడ్డి సరిపోను విధంగా చూసుకోవాలని, పశువులకు రీజినల్ వారీగా టీకాలు వేయించుకోవాలన్నారు. అదేవిధంగా. గోపాల మిత్రుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరం కు విజయ పాలకేంద్రం డైరీ అధ్యక్షులు భాషిపాక కొండయ్య, గ్రామ ఉపసర్పంచ్ కూరాకుల కుమార్, గోపాల మిత్రుల సూపర్వైజర్ ఎ.గోపాల్ రెడ్డి, గోపాల మిత్రలు ఎండీ. యాకుబ్ పాషా, పడమటింటి శోభన్ బాబు, పాడి రైతులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పశు వైద్య శిబిరం లో డాక్టర్ శిల్ప



## ప్రభుత్వ భూమిని
# ఆక్రమిస్తే కఠిన చర్యలు

## తహసిల్దార్ దేవదాసు

**పటాన్ చెరు, జనవరి 17 (ప్రభాత ఉదయం):**

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిన్నారం తహశీల్దార్ దేవదాసు హెచ్చరించారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజీపల్లి శివారు 181 సర్వే నెంబర్ లో అక్రమంగా నిర్మించిన పలు ఇంటి నిర్మాణం, ఇంటి పునాదులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలు కూల్చివేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ఎవరు ప్రయత్నం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరించారు.



విద్యార్థులతో జిల్లా కలెక్టర్

## జాతీయ, దక్షిణ భారత స్థాయి
# సైన్స్ ఫెయిర్‌లకు ఎంపికైన జనగామ విద్యార్థులు

## సైన్స్ ఫెయిర్‌లకు ఎంపిక కావడం గర్వకారణం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ లు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ, దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపిక కావడం గర్వకారణమని, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. కేజీబీవీ జనగామకు చెందిన జి. అక్షిత ఇన్స్పైర్ విభాగంలో అడ్జుస్టేబుల్ బైక్ సైడ్ స్టాండ్ కాన్సెప్ట్‌తో జాతీయ స్థాయికి ఎంపిక కాగా, జాతీయ బాలల సైన్స్ ఫెయిర్ విభాగంలో శ్రీనివాస చారి టిఎల్ఎం, కె. మయూరి మ్యాన్ మేడ్ ఓజోన్ లేయర్ ప్రాజెక్టులతో అరబిందో హై స్కూల్ తరఫున సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి ప్రారంభమయ్యే సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లోనూ ప్రతిభను చాటాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.



## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో
# పటాన్ చెరు బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

## బాకీ కార్డుల పంపిణీ

**పటాన్ చెరు, జనవరి 17 (ప్రభాత ఉదయం):**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ క్రమంలో జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జిన్నారంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని విజయం వైపు నడిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని, పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పోరాడాలని పిలుపునిచ్చారు.అంతకుముందు గడ్డపోతారం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవ్వవలసిన హామీల బాకీ కార్డులను ప్రతి వార్డు వరకు తీసుకెళ్లి అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, సి.జీ.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, స్థానిక ఇన్‌చార్జులు శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్, జగన్నాథ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## భావితరాల అవసరాలకు
# అనుగుణంగా అభివృద్ధి

## అమీన్ పూర్ డిప్యూటీ కమీషనర్ ప్రదీప్ కుమార్

**పటాన్ చెరు, జనవరి 17 (ప్రభాత ఉదయం):**

జిహెచ్ఎంసి బొల్లారం డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 243 లో చేపట్టిన అక్రమ నిర్మాణాలు ఇటీవల జిన్నారం తహసిల్దార్ కూల్చివేసిన నేపథ్యంలో ఆ ప్రభుత్వ స్థలాన్ని శనివారం అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పరిశీలించారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో జిహెచ్ఎంసికి స్వాధీన పరిచిన వెంటనే ఈ స్థలం చుట్టూ కంచె వేసి నర్సరీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా భూ కబ్జాదారులు దురాక్రమణకు పాల్పడినచో చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని భావి తరాల కోసం పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు టీ నర్సింహులు, జి మల్లికార్జున స్వామి, వార్డ్ ఆఫీసర్లు రవి, దినేష్, మధుసూదన్, సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.




## పొల్యూషన్ టెస్టింగ్‌పై
# వాహనదారులకు అవగహన

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం):**

జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శనివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గల పలు పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్స్ వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ బిఎస్ ఫోర్ వెహికల్స్ ప్రతి ఆరు నెలలకు ఒకసారి, బిఎస్ 6 వెహికల్స్ ప్రతి సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఏ ఎం వి ఐ శ్వేత, కానిస్టేబుల్ సమద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి వరం లాంటిది

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 17 (ప్రభాత ఉదయం)**

పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. శనివారం నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో ఇచ్చోడ మండలంలోని సిరిచల్మా గ్రామానికి చెందిన చెరుకు రాజశేఖర్ కి సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన 24 వేల రూపాయల విలువగల చెక్కు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డిసీనియర్ నాయకులు ఖాజా భాయ్ రమేష్ సురేష్ దినేష్ కళ్యాణ్ ధనరాజ్ విజయ్ రాజేష్ తదితరు పాల్గొన్నారు.



## చెరువులను పరిశీలించిన
# హైడ్రా ఇన్స్పెక్టర్ బాలగోపాల్

**పటాన్ చెరు, జనవరి 17 (ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని పలు చెరువులను హైడ్రా ఇన్స్పెక్టర్ బాలగోపాల్ పరిశీలించారు. శనివారం ఆయన బొల్లారంలోని కుడి కుంటను స్వయంగా పరిశీలించారు. బొల్లారం ప్రాంతంలో ఉన్న మిగిలిన చెరువుల వివరాలు గురించి ఆరా తీశారు. హైడ్రా చెరువులను శుద్ధి చేసి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేపడుతుందని ఆయన విలేకరులతో చెప్పారు. పటాన్ చెరు పరిధిలో పలు చెరువులను అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని, త్వరలోనే బొల్లారం డివిజన్ పరిధిలోని చెరువుల అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఉన్నారు.

# నిప్పాని గ్రామంలో ఘనంగా శ్రీ లక్ష్మీ సమేత
# పద్మావతి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం





**బ్రహ్మోత్సవాలకు హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 17 (ప్రభాత ఉదయం)**

భీంపూర్ మండలంలోని నిప్పాని గ్రామంలో నిర్వహించిన 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి, మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత తో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ సమేత పద్మావతి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ, ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిప్పని సర్పంచ్ మల్లెల స్వామి,పీపుల్ కోటి సర్పంచ్ దాసరి రమేష్, ఆర్లీ సర్పంచ్ కామని అశోక్, కప్పర్ల సర్పంచ్ గండ్రత్ అరుణ్,భీంపూర్ సర్పంచ్ రవీందర్ సీనియర్ నాయకులు అను పటేల్,సుదర్శన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మనీష్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,గంగన్న,మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్,సీనియర్ నాయకులు కౌడల నారాయణ,కౌడల సంతోష్,మతీన్ పటేల్,ఉప సర్పంచ్ ముశ్రాన్,హేమంత్, శ్రీనివాస్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం,మురళి గౌడ్,మౌలానా తదితరులు ఉన్నారు.



## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో
## ఎంఐఎం పార్టీ పోటీ

**ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ**

**మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సత్తా చాటింది**

**హైదరాబాద్,జనవరి17(ప్రభాత ఉదయం)**

మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సత్తా చాటింది. పశ్చిమ రాష్ట్రాలైన ముంబైతోపాటు మరాఠ్వాడాలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్లలో 125 మంది అభ్యర్థులను కార్పొరేటర్లుగా ఎన్నుకున్నందుకు మహారాష్ట్ర ప్రజలకు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని అసదుద్దీన్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల విజయంపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఒవైసీ మాట్లాడుతూ...తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంఐఎం పార్టీ సిద్ధమవుతోందని, ఆసక్తిగల అభ్యర్థుల పేర్లను పార్టీ ఇప్పటికే కోరిందని వెల్లడించారు. ప్రస్తుతం తమను దుర్వినియోగం చేసే పార్టీలు తమ గురించి ఆలోచించాలని, ఇది ప్రజల నిర్ణయమన్నారు. విజయానికి చాలా మంది తొందుంటారని, ఓటమికి ఎవరూ ఉండరని చెప్పారు. మనం ఎందుకు ఓడిపోయాము.?. ఆ గొప్ప వ్యక్తులు చెప్పాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా విషయానికొస్తే,అది సరైనదేనని ఒవైసీ వెల్లడించారు. రాష్ట్రంలోని ముస్లిం ఓటర్లు కాంగ్రెస్,ఎన్సీపీలను తిరస్కరించి ఎంఐఎం వైపు మొగ్గుచూపారని తాజా ఎన్నికల ఫలితాలతో స్పష్టమైందని ఓవైసీ తెలిపారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో అధికార కూటమి హవా కొనసాగింది.



జిల్లాలోని మున్సిపాలిటీల రిజర్వేషన్లకు డ్రా తీస్తున్న కలెక్టర్ సంతోష్

## పురపాలిక ఎన్నికల మహిళా స్థానాల రిజర్వేషన్లు ఖరారు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 17(ప్రభాత ఉదయం)**

పురపాలిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు నిబంధనల ప్రకారం మహిళ రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతల సమక్షంలో డిప్ ద్వారా గద్వాల, ఐజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన మహిళ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ స్థానాల్లో మహిళలకు కేటాయించాల్సిన 50% రిజర్వేషన్లను డిప్ విధానంలో ఖరారు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## గద్వాల మున్సిపల్ చైర్మన్ పదవి
## జనరల్ మహిళ కేటాయింపు

గద్వాలజిల్లా ప్రతినిధి,జనవరి 17(ప్రభాత ఉదయం)గద్వాల మున్సిపల్ చైర్మన్ పదవిని జనరల్ మహిళకు కేటాయించారు. గద్వాల మున్సిపాలిటీలో వార్డుల వారిగా రిజర్వేషన్ల లిస్టును ఫైనల్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బిఎం సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలోని అలంపూర్, అయిజ, వడ్డేపల్లి, గద్వాల మునిపాలిటీలకు వార్డుల వారిగా రిజర్వేషన్ల ఖరారు చేశారు. గద్వాల మున్సిపాలిటీలో మొత్తం 37 వార్డులకు ఉండగా చైర్ పర్సన్ సీటు జనరల్ మహిళకు కేటాయించారు. గద్వాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 37 వార్డులుకుగాను వార్డుల వారిగా రిజర్వేషన్లు..ఇలా

1, 6 వార్డులు (ఎస్సీ జనరల్), 4, 31 వార్డుల్లో (ఎస్సీ మహిళ), 27వ వార్డు ఎస్టీ జనరల్, 8,15,18,33,34,37 వార్డుల్లో బీసీ మహిళ,

3,13,19,20,21,29,30 వార్డులు బీసీ జనరల్,

2,10,11,12,16, 22, 23, 26, 32, 36 వార్డులు జనరల్ మహిళ,5, 7, 9,14,17, 24, 25, 28, 35 వార్డులు జనరల్ స్థానాలకు కేటాయించారు.



## శ్రీ కొట్టాల పోచమ్మ ప్రథమ వార్షికోత్సవానికి ఆహ్వానం

**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 17 ( ప్రభాత ఉదయం)**

బోథ్ పట్టణ కేంద్రంలో ఈ నెల 21 తేదీన (బుధవారం ) శ్రీ కొట్టాల పోచమ్మ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఈ నెల 21 తేదీన ( బుధవారం) నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆడే గజేందర్ కి శ్రీ కొట్టాల పోచమ్మ దేవస్థాన ఆలయ కమిటీ బోథ్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు .



## అలంపూర్ ఆలయాల ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**గద్వాల జిల్లా ప్రతినిధి,జనవరి 17(ప్రభాత ఉదయం)**

అలంపూర్ లోని శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆలయ ఈవో దీప్తి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు నిర్వహించు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలకు కూడా రావాల్సిందిగా కలెక్టర్ ను ఆలయ ఈవో ఆహ్వానించారు.

## రైతుబిడ్డ నుంచి సరిహద్దు సైనికుడిగా
## ప్రశాంత్ స్ఫూర్తిదాయకం

**నేరడిగొండ, జనవరి 17 (ప్రభాత ఉదయం):**

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం కుప్టి గ్రామానికి చెందిన బామని ప్రశాంత్ తన కృషితో గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఈ యువకుడు, పట్టుదలతో చదువును కొనసాగిస్తూ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ లో జవాన్‌గా ఎంపికయ్యాడు. తల్లి బామని లలిత, తండ్రి వెంకటరమణల శ్రమకు న్యాయం చేస్తూ, చిన్ననాటి నుంచే చదువులో ముందుండి, ఖాళీ సమయాల్లో తండ్రికి వ్యవసాయ పనుల్లో సహకరిస్తూ ఎదిగాడు. “కష్టపడితే లక్ష్యం చేరుకోవచ్చు” అన్న మాటకు ప్రశాంత్ జీవంత ఉదాహరణగా నిలిచాడు. ఈ సందర్భంగా ‘ప్రభాత ఉదయం’ ప్రతినిధితో మాట్లాడిన ప్రశాంత్, “ఈ విజయం నా తల్లిదండ్రుల ఆశీర్వాదం. వారి కష్టం నాకు బలంగా నిలిచింది. దేశ సేవ చేసే అవకాశం రావడం ఎంతో గర్వంగా ఉంది” అని ఆనందం వ్యక్తం చేశాడు. పేదరికంలో పుట్టి కేంద్ర




ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడంపై కుటుంబంలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రశాంత్ విజయం గ్రామ యువతకు స్ఫూర్తిగా మారింది. ఈ సందర్భంగా కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరిఉలస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి, చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ఎన్.టి. రమణ, రాజు గౌడ్, డా. రాజు యాదవ్, గ్రామ యువకులు మరియు పెద్దలు ప్రశాంత్‌ను ఘనంగా అభినందించారు.

## నేడు కాటేదాన్, గగన్ పహాడ్‌లో
## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, జనవరి 17(ప్రభాత ఉదయం)**

కాటేదాన్, గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ లలో వివిధ మరుమత్ర నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు ఓ ప్రకటనలో తెలిపారు. కాటేదాన్ పారిశ్రామిక వాడలో ఆదివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. పారిశ్రామిక వాడలోని ఎన్నోవ గ్లాస్ కంపెనీ, అంబికా ఫుడ్స్, రెక్స్ ఫుడ్స్, రాజ్ ఆగ్రో టెక్, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతం, కృష్ణ ప్లాస్టిక్, కల్పనా మెటల్, విశ్వకర్మ పారిశ్రామిక లయన్, చావ్లా ఫుడ్స్, శివ హోటల్ ప్రాంతం, పుస్తి ఫుడ్స్, సాగర్ గుట్కా కంపెనీ, ఏఎంసీ ప్లాస్టిక్, జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్, దిశా ఫుడ్స్, చింటూ ఫియర్స్ కూలర్, ఏసియన్ బ్యారెల్, హర్ష బేకరీ, నటరాజ్ చైర్ కంపెనీ, నీతు మెటల్ ప్రాంతం, ఇందు ఆయిల్ కంపెనీ, టెటెడ్, గోటి కంపెనీ, ఆగ్రో ఆయిల్ కంపెనీ ప్రాంతాలలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మురళి హోటల్, బండారి ప్లాస్టిక్, మహాలక్ష్మి కంపెనీ, క్వీన్ ఫంక్షన్ హాల్, ఇండోర్ స్టేడియం, ఎలక్ట్రో ఫ్లో, కలకత్తా ప్లాస్టిక్, సాయిబాబా నగర్ కాలనీ, ఎస్బిఐ బ్యాంక్ గల్లీ, సిటిజన్ కాంట, అనీష్ ఆయిల్ కంపెనీ, డ్యూక్ చాక్లెట్, వి ఎం ఎల్ ఫర్నిచర్, సూర్య ప్రకాష్ కాంప్లెక్స్, గోవింద్ ఆయిల్ కాంప్లెక్స్, గోవింద్ ఆయిల్, కోవింద్ ఆయిల్ మిల్, డెక్కన్ రబ్బర్, ఇషిత ప్లాస్టిక్, హైదరాబాద్ గ్లాస్ కంపెనీ, నేతాజీ నగర్, శ్రీరామ్నగర్, సోనా సేల్స్, పవర్ మ్యాక్స్, బాబా కంటైనర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు.



**గగన్ పహాడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని హై కాల్స్ ఫీడర్ పరిధి లో వివిధ మరమత్రా నిమిత్తం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శివాజీ నగర్ కాలనీ, జెల్ పల్లి పారిశ్రామిక ప్రాంతం, లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్షవర్ధన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.